సర్పంచులకు అండగా ఉంటా..

## అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

10





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం 17-12-2025 పేజీలు : 11


# నేడే తుది తీర్పు..



కరీంనగర్ బ్యూరో

పంచాయతీ ఎన్నికల్లో ఆఖరి తీర్పునకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో పంచాయతీ ఘట్టం బుధవారం పూర్తికానున్నది. జిల్లాలో చివరి మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో మండలాల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయడానికి సిబ్బంది గ్రామాలకు వెళ్లారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, ఫలితాలు వెల్లడిస్తారు. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు అధికార యంత్రాంగం పూర్తి చేసింది.ఎన్నికలు నిర్వహించడానికి మంగళవారం 2158 మంది సిబ్బంది 80 గ్రామాలకు ఎన్నికల సామాగ్రితోపాటు చేరుకున్నారు. జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 మంది పోలీస్ సిబ్బందిని నియమించారు.


## 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ
- ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి
- మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

8







చివరి విడత పంచాయతీ ఎన్నికలు

## సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి


మిగతా 3లో...

# ఎన్నికల సామగ్రి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలికులు



**జమ్మికుంట, డిసెంబరు16( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలంలో పంచాయతీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కరీంనగర్ ఎన్నికల పరిశీలికులు వెంకటేశ్వర్లు పరిశీలించారు. మండలంలోని 18గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించ నుండగా పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామగ్రి పంపిణీ తీరుపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో పీవోలు, ఏపీవోలు నిబంధనల మేర విధులు నిర్వర్తించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవోరాజేశ్వర్,తహశీల్దార్ రాజమల్లు,మండల విద్యాధికారి రాములు నాయక్, ఎన్నికల సిబ్బంది ప్రభుత్వ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**జమ్మికుంట, డిసెంబర్16( ప్రజాజ్యోతి ):**
మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలంలోని ఆయా గ్రామాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పత్తి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు.ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించి ఏలాంటి లోటుపాట్లు లేకుండా శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ ముగించాలని సూచించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో రాజేశ్వరరావు ను మండల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో 17గ్రామాలకు ఎన్నికలు ఉన్నాయని, 1ఏకగ్రీవం అయినట్లు తెలిపారు.

# రామడుగు మండలములో కురుమ సర్పంచుల ప్రభంజనం


### కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ):**
మంగళవారము రోజున రామడుగు మండల కేంద్రం కురుమ సంఘ భవనములో మండల కురుమ సంఘం అధ్యక్షులు కడారి వీరయ్య కురుమ ఆధ్వర్యములో కురుమ సర్పంచులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నీతికి-నిజాయితీకి మారు పేరుగా ఉన్న కురుమ సంఘం నాయకులకు అవకాశమిచ్చిన ఇతర వర్గాల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడిప్పుడే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న కురుమలు రామడుగు మండలములో సర్పంచులుగా ఏడు గ్రామాలలో పోటీ చేసి, ఆరు గ్రామాల్లో ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇరువది మూడు గ్రామ పంచాయితీలున్న రామడుగు మండలములో ఇరువది ఐదు శాతం గ్రామాల్లో కురుమలను ఆదరించిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదములన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనులు చేసి ప్రజాదరణ పొందాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో దేశరాజుపల్లె సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ %-% లచ్చయ్య, కొరటపల్లి సర్పంచ్ మేకల మహేశ్వరి %-% ప్రభాకర్, పందికుంట (కురుమపల్లె) సర్పంచ్ దయ్యాల లత - వీరమల్లు, వన్నారం సర్పంచ్ గుంట ఓదెలు (ఓం ప్రకాష్), రామచంద్రాపూర్ సర్పంచ్ కడారి రాజేష్, రంగసాయిపల్లె సర్పంచ్ గుడ్ల శేఖర్, వెలిచాల ఉప-సర్పంచ్ ఎల్లమ్మల కృష్ణంరాజు, కొక్కెరకుంట ఉప-సర్పంచ్ ఎముండ్ల కుమార్, పందికుంట (కురుమపల్లె) ఉప-సర్పంచ్ బీర్ల వినోద్, కురుమ యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల నరసింహరాజు, మండల సంయుక్త కార్యదర్శి కచ్చు లింగయ్య, వన్నారం అధ్యక్షులు సేవ్వాల్ల పోచయ్య, రామడుగు పెద్ద కురుమ కడారి అయిలయ్య, అధ్యక్షులు కడారి రాయుడు, కార్యదర్శి గుమ్ముల పెద్ద కిష్టయ్య, యూత్ ప్రెసిడెంట్ కడారి రాజు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎల్కపెల్లి కొమురయ్య తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐ డి బి ఐ బ్యాంకు వారి భారీ విరాళం

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 16( ప్రజా జ్యోతి :**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా, భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐడిబిఐ బ్యాంకు వారు ? 74,08,700 రూపాయల భారీ విరాళం %జూ=% కింద అందచేశారు, ఈ విరాళం నూతనంగా నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్ లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు మరియు అశోక్ లేలాండ్ బస్ గురించి ఈ డబ్బును విరాళంగా అందచేశారు, ఆ డబ్బును ఆ కార్యక్రమానికి ఖర్చుచేస్తాం. అని కంటి ఆసుపత్రి లో క్యాట్రాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను మరియు రెటీనా వంటివి కరీంనగర్ లో అందుబాటులో లేని సేవలు మన ఆసుపత్రిలో లభ్యం. ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు



IDBI BANK
CIN: L65190MH2004GOI148838

IDBI Bank Limited
Regd. Office : IDBI Tower,
WTC Complex, Cuffe Parade,
Mumbai - 400 005.
TEL.: (+91 22) 6655 3355
(+91 22) 6655 3405, 3410, 3404
FAX : (+91 22) 2218 0411
Website : www.idbibank.in

IDBI Bank / CSPD / 2025-26 / 242 December 02, 2025

(In Duplicate)

To,
Shri Konda Venumurhty
Chairman
Lions Club of Karimnagar Charitable Eye Hospital,
Rekurthi,
Karimnagar District
Telangana – 505 451

Dear Sir,

IDBI Bank CSR Initiative
CSR Support to Lions Club of Karimnagar Charitable Eye Hospital (LCKCEH),
Rekurthi, Karimnagar, Telangana

We refer to your proposal seeking CSR Support of ₹74,08,700/- for establishment of 3 modular operation theatres and purchase of Ashok Leyland 40+D Non –AC (2x2) Bus under Bank's CSR initiatives.

2. In this connection, we advise that, IDBI Bank under its CSR initiative, is agreeable, in principle, to extend CSR support of ₹74,08,700/- (Rupees Seventy Four Lakh Eight Thousand Seven Hundred Only) for establishment of 3 modular operation theatres, to expand surgical capacity and improve the quality of eye care services and purchase of Ashok Leyland 40+D Non-AC (2x2) Bus, to enable mobile eye care services for underprivileged communities in remote rural areas subject to the terms and conditions as mentioned at *Annexure*.

3. In case the terms and conditions (as indicated at *Annexure*) are acceptable to you, a duplicate copy of this letter duly signed by two authorised officials of Lions Club of Karimnagar Charitable Eye Hospital, may be returned, as a token of your acceptance within **30 days** from the date of receipt of this letter.

4. Please note that this communication should not be construed as giving rise to any binding obligation on part of IDBI Bank.

నిర్వహిస్తాం(తెల్ల రేషన్ కార్డు మరియు 50 సంవత్సరాల వయసు తప్పనిసరి). రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్ తో ప్రారంభిస్తున్నాము ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే లభ్యం అని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హెూల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్. టి. మురళీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్ పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

**జమ్మికుంట, డిసెంబర్16 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం తనుగుల కి చెందిన ఆశా కార్యకర్త సంపూర్ణ 10రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది మంగళవారం 45,500 ఆర్థిక సహాయం అందించారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేసే సంపూర్ణ కుటుంబానికి అండగా వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు కలిసి 45,500 నగదును అందించారు. ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు. ఈ సహాయం సంపూర్ణ కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందనివైద్యాధికారిడాక్టర్ వరుణ తెలిపారు. వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ,మనీ,ఆశ కార్యకర్తలు దీపిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**జమ్మికుంట, డిసెంబర్16 ( ప్రజాజ్యోతి ):** ?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ - సీపీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. మూడవదశ మండలాలు వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ?గ్రామ పంచాయతీలు 111 కాగా పోలింగ్ కేంద్రాల 1034 ఉన్నాయని అన్నారు. ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.-**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ :** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం అన్నారు. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.-**పోలీస్ సిబ్బంది కేటాయింపు:** ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హెూంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.-**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఐఐటి సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**రామడుగు,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** రామడుగు మండలం వెలిచాల సరస్వతి పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గొల్లబత్తిని శుభచరణ్ ఐఐటీ పాలక్కడ్ లో సీట్ సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ వీర్ల నరసింహారావు మంగళవారం విద్యార్థికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీకి అనుకూలంగా సమాజంలో విద్యార్థులు మెలగాలని సూచించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యానికి అనుగుణంగా కృషిచేయాలన్నారు.విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అనంతరం ఇటీవలి ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన వీర్ల నర్సింగారావు,ఉప సర్పంచ్ ఎల్లమ్మల వసంతను స్కూల్ కరస్పాండెంట్ఉప్పులశ్రీనివాస్శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల సత్యం,టీచర్స్ పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**వేములవాడ డిసెంబర్, 16:** ప్రజాజ్యోతిఃజగిత్యాల జిల్లా ఆదర్శనగర్ కు చెందిన వెల్లుల్ల మమత అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**జిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారిడాక్టర్రజిత**

**డిసెంబర్ 16( ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎల్సిడిసి లెప్రసీ సర్వే18.12.25 నుండి31.12.25 జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టి వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఉద్యమం సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు ఈ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లిప్రే అనే బాక్టీరం వల్ల వస్తుంది. ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందని, కుష్టి వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి 3 నుండి ఐదు సంవత్సరాల వరకు పడుతుందని, ఎవరికైనా రావచ్చుని, శాపం పాపం కానే కాదని, కుష్టి వ్యాధి ఎండిటి( బహుళ ఔషధ చికిత్స) ఆరు నెలల నుండి 12 నెలలు పూర్తిగా నయం అవుతుందని, ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి ఎం డి టి చికిత్స ఇచ్చినచో కుష్టి వ్యాధి అంగ వైకల్యానికి దారి తీయదని, చికిత్స పూర్తయిన కుష్టి వ్యాధి రోగులలో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా నయం చేస్తారని, కుష్టు వ్యాధి మచ్చలు రాగి రంగు కలిగి, మచ్చల పై స్పర్శ ఉండదు. కుష్టు వ్యాధి చికిత్స కొరకు దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ని సంప్రదించవచ్చుని, ఈ కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమము ప్రతి ఆశ, ఏఎన్ఎం ఇంటింటి సర్వే ద్వారా డిసెంబర్ 18 నుండి వరకు కొనసాగుతుందని ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డాక్టర్ నాగేంద్రబాబు, డిపిఎంవోలు చేపూరి శ్రీనివాస్, దేవి సింగ్, డెమో రాజకుమార్ గార్లు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం

**-మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** 20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ యుపిఎ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఎఒక్క పథకం తీసుకురాకపోగా మారిన సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తున్నామని పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఎ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికి కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నారు.ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల



ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,మేకల నర్సయ్య,రమణా రెడ్డి,సుదర్శన్,మేరాజ్,మాసుం ఖాన్, తోట అంజయ్య,బషీర్, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్,బషీర్,భారీ,సాయిరాం, ఉప్పరి అజయ్,యోనా తదితరులు పాల్గొన్నారు.

# చివరి విడత పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16( ప్రజాజ్యోతి):** మూడవ(చివరి)విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఈ నెల 17 నుండి 25 వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని పి. కేధార్ నాధ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్ లో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాధ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన



విద్యార్థిని పాఠశాల చైర్మన్ డాఎ ఇ. ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంత రావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్, యస్. రాజు లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ కార్యక్రమాన్నిమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమర జవాన్ల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని, సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందన్నారు. ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరు వీర సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు. జై జవాన్ - జై జై జవాన్ %ఽ% జయహో భారత్ - జయహో జవాన్ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**-వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు.




బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుడు నుండి వైకుంఠధామాన్ని కాపాడండి మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు భూపతి నగర్ లో గత రెండు తరాల నుండి వార్డులో ఉన్నటువంటి స్మశాన వాటికను వాడుకుంటున్నారని. ఇట్టి స్మశాన వాటిక భూమిని, సిరిసిల్ల వ్యాపారవేత్త అయినటువంటి, ఒక వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, భూపతి నగర్ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని విషయం తెలుసుకున్న కౌన్సిలర్ స్మశాన వాటికకు వెళ్లి అట్టి దౌర్జన్యాన్ని నిలదీయడం జరిగిందని అదేవిధంగా భూపతి నగర్ కి చెందిన పల్లాటి మల్లేశం వారం రోజుల క్రితం మరణించగా, అతని దిన వారం కాకముందే అట్టి స్థలాన్ని ట్రాక్టర్ తో దున్నడం జరిగిందని ఇట్టి సంఘటనను చూసిన కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలతో పాటు, అట్టి స్మశాన వాటిక భూమిని, భూ అక్రమార్కుల కబ్జా కోరల నుండి విడిపించి వార్డు ప్రజలకు ఇప్పించగలరని, ఈ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను గౌరవ కౌన్సిలర్ బొలగం నాగరాజు గౌడ్ గారు కోరారు.

# గొల్లపల్లిలో ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ తనిఖీ

**నిలువలు.. విక్రయాలపై ఆరా**



**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ - 16 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ లో యూరియా నిలువలు, అమ్మకాలు, బిల్లులు ఇతర వివరాలు పరిశీలించారు. ఈ పాస్ యంత్రం ద్వారా విక్రయాల వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సాగుకు సరిపడా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తనిఖీలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మండల వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్న



నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగాల ఆనంద్, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణారెడ్డి మేడిపల్లి సత్యం సమక్షంలో మంగళవారం గంగాధరలోని ప్రజా కార్యాలయంలో భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధిని సైతం అన్ని రంగాల్లోపరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నిజాంపురం చందు, కోలపురి శ్రీకాంత్, మండల లక్ష్మయ్య, దుంపల ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్వచ్ఛ విద్యాలయ హరిత రేటింగ్ ను పరిశీలించిన సీఎం ఓ అధికారి రంగనాథ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 16( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర స్థాయి స్వచ్ఛ విద్యాలయ హరిత రేటింగ్ లో భాగాంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని నెరెల్లా ప్రాథమిక పాఠశాలను సిద్దిపేట జిల్లా విద్యాశాఖ కార్యాలయ సి ఎం ఓ అధికారి రంగనాథ్ పరిశీలించారు.



# గ్రామ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సూర్య పల్లి గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఆర్ల నాగరాజు, ఉప సర్పంచ్ పులి సుచరిత వరుణ్ గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి శ్రీధర్ బాబు ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అర్ల నాగరాజు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ సర్పంచ్ భీముని వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తహసిల్దార్ ను సన్మానించిన

**ఏఎంసీ చైర్మన్ వెంకన్న**

**మంథని, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తహసిల్దార్ ఆరిఫోద్దీన్ ను మంగళవారం సన్మానించారు. మంథని మండలానికిఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఆరిఫోద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఏఎంసీ చైర్మన్ వెంకన్న సన్మానం చేశారు. చైర్మన్ వెంట మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జాగృతి జనం బాట

**త్వరలోనే రాజకీయ శక్తిగా తెలంగాణ జాగృతి**

**కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16( ప్రజాజ్యోతి):** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో విఫలం చెందిన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నిస్తూ. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారనికరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్అన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవిత జాగృతి జనం బాటలో భాగంగా రెండు నెలలుగా పదకొండు జిల్లాలను పూర్తిచేసుకుని అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జాగృతి బలోపేతానికి ప్రజల మద్దతును, ప్రజల సూచనలను, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతా ఉంటే కొంతమంది స్వార్థపరులు కబ్జాకోరులు కవిత మీద ఇష్టమైన విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు, బడుగు బలహీన వర్గాలు కవితక్క ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని, జాగృతి ఒక రాజకీయ వేదికగా మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారనితెలిపారు. అనవసరంగా తమ స్థాయిని మరిచి కవిత మీద అసత్యపు ప్రచారం కానీ అనవసరపు విమర్శలు కానీ చేస్తే జాగృతి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తెలిపారు. ఈ సమావేశంలో జాగృతి జిల్లా నాయకులు బూడిగ పరుశు రాం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, ఆటో విభాగం జిల్లా నాయకులు కొత్తూరి రఘు, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడ నాయీబ్రాహ్మణ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక


**వేములవాడ, డిసెంబర్, 16: ప్రజాజ్యోతిః** వేములవాడ పట్టణం లో ఈరోజు నాయీబ్రాహ్మణ సంఘము కుల సంఘ నాయకులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు అధ్యక్షులుగా జనగామ. కనకయ్య ఉపాధ్యక్షుడు గా ఎలగందుల. దేవయ్య గౌరవ అధ్యక్షులు గా సాగరం దేవదాస్, ప్రధాన కార్యదర్శులు గా జనగామ. మల్లికార్జున్, కోశాధికారి గా జనగామ. ఓంకార్, సహాయ కారదర్శి ఎలగందుల..రమేష్, గౌరవసలహాదారుగా జనగామ. తిరుమల్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసన

**ఇది రాజ్యాంగంపై దాడే : పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యులు పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించాలనే ప్రయత్నం భారత రాజ్యాంగంపై చేసిన ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ పేదల కోసం వెన్నెముకలా రూపొందించిన ఈ పథకాన్ని రాజకీయ ద్వేషంతో బలహీనపరచాలని చేయబడుతున్న ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని స్పష్టం చేశారు. ఈ పథకం కేవలం ఒక సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాదని, పేదలకు పని, గౌరవం, జీవన భద్రతను హామీ ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కు అని తెలిపారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించి, సంక్షోభ కాలాల్లో ప్రజలకు ఆశగా నిలిచిన ఈ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించడం అంటే భారతదేశ ఆత్మపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ పేరు న్యాయం, శ్రమ, చివరి వరుసలో నిలిచిన పేదవాడి ఆశకు ప్రతీక అని పేర్కొంటూ, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా భారతీయ జనతా పార్టీకి గాంధీజీ పేరు ఎందుకు భయంగా మారిందని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదని, రాజకీయ ప్రతీకార చర్య మాత్రమేననిబీ ఇది పాలన కాదని, చరిత్రను చెరిపివేయాలనే ప్రయత్నమని వంశీకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై దాడి అంటే రాజ్యాంగంపై దాడేనని స్పష్టం చేస్తూ, గాంధీజీ విలువలను కాపాడేందుకు దేశవ్యాప్తంగా ప్రజలు ప్రతిఘటిస్తారని అన్నారు.




# కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనం

**-ఆది శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యల్ని తీవ్రము గా ఖండించిన బాలుసాని. శ్రీనివాస్ గౌడ్**



**వేములవాడ,డిసెంబర్,16ప్రజాజ్యోతి:** సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి కేటీఆర్ నిన్న సర్పంచుల ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను రాజన్న సిరిసిల్ల డీసీసీ సెక్రటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ అహంకారానికి, అజ్ఞానానికి పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. నాలుగు సార్లు ఓటమి చెందినా ఆది శ్రీనివాస్ మొక్కవోని ధైర్యంతో ప్రజలే ప్రాణంగా అలుపెరుగని పోరాటం చేశారే తప్ప, కేటీఆర్ నాయకుడి మాదిరిగా ఫామ్‌హౌస్‌లో అలకపాన్పు ఎక్కలేదని బాలసాని ధ్వజమెత్తారు. ఇక నాలుగు సార్లు ఓటమి విషయానికొస్తే, మీలాంటి గడీల గుంట నక్కల నీతిమాలిన రాజకీయాల వల్లే ఇది జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి ఉద్యమకారుడైన కేకే మహేందర్ రెడ్డి స్థానంలో అమెరికా నుండి ప్యారచూట్‌లో వాలిన టూరిస్ట్ రామారావుగా ఆంధ్రా వాళ్ళ దోపిడీని మించి ఉద్యమకారుడి కంచాన్ని గుంజుకున్న తెలంగాణ ద్రోహి కేటీఆర్ కాదా అని బాలసాని నిలదీశారు. అలాగే, వేములవాడ ఎమ్మెల్యేగా దొంగ పాస్‌పోర్టులతో ఆది శ్రీనివాస్ కంచాన్ని గుంజుకున్నది జర్మన్ బాబు దేశద్రోహి కాదా అని ప్రశ్నించారు. మీలాంటి గడీల గజదొంగల వల్లనే ఇద్దరు ప్రజా నాయకులకు అన్యాయం జరిగిందన్నది వాస్తవమన్నారు. సానుభూతితో కాదని, ఆది శ్రీనివాస్ సాహసాన్ని చూసి ప్రజలు ఓట్లు వేశారని, ఇది కేటీఆర్ మట్టి బుర్రకు వెయ్యి జన్మలెత్తినా అర్థం కాదని ఎద్దేవా చేశారు. ఇక కేటీఆర్ సర్పంచుల ఆత్మీయ సమావేశం గురించి ప్రస్తావిస్తూ, ప్రజా పాలనలో ఎన్నికైన సర్పంచుల సమ్మేళనం కన్నా ముందు, పంచాయతీ రాజ్ మంత్రిగా మీరు బిల్లులు చెల్లించక చంపిన 150 మంది సర్పంచుల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి క్షమాపణలు కోరి ఉంటే బాగుండేదన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు జాడించి తంతే వచ్చి మిడ్ మానేర్‌లో పడ్డా కూడా బుద్ధి రాకపోవడం బాధాకరమన్నారు. రాబోయే రోజుల్లో జూబ్లీహిల్స్ సీన్ సిరిసిల్లలో కూడా రిపీట్ కావడం, కేటీఆర్ కూడా ఫామ్‌హౌస్‌లో బందీ కావడం తథ్యం అని బాలసాని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి

**-విద్యారంగ సమస్యలపై అలుపెరగని ఉద్యమం -తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి నియామకం**



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, డిసెంబర్16, (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) అలుపెరగని ఉద్యమాలను చేపడుతోందని జోన్ ఎన్నికల పరిశీలకులు వీరమల్ల వెంకటరమణారావు అన్నారు. తపస్ జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలో భాగంగా మంగళవారం జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలోనిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దుకింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం జిల్లా, మండల అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండవేని జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జోన్ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వెంకటేష్, జిల్లా ఎన్నికల అధికారి బోనగిరి దేవయ్య, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీ-2 మురికి కాల్వ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**- సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు**



**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీలో ఉన్న సీ–2 క్వార్టర్ల మురికి కాల్వ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలని నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు సింగరేణి ఆర్జీ–3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావును కోరారు. మంగళవారం లక్ష్మీనగర్ ప్లాట్స్ పరిధిలో పర్యటించిన సర్పంచ్, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీ%–%2 క్వార్టర్ల నుంచి వచ్చే మురుగునీరు సరైన కాల్వ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డు పక్కనే నిలిచిపోతూ తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని ఆమె తెలిపారు. దీంతో కాలనీవాసులు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురికి కాల్వను శాశ్వతంగా పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇటీవల లక్ష్మీనగర్లో నెలకొన్న మౌలిక సమస్యలపై తాను ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్న సర్పంచ్, గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని తమ సమస్యలను సర్పంచ్‌కు వివరించారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్

**శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం-రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 16:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్లో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లో మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 91 గ్రామ పంచాయతీలు, 852 పోలింగ్ కేంద్రాలు, 121 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయి.అలాగే మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో 102 గ్రామ పంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలు, 128 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయి. మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 1167 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 563 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. **భద్రతకు భారీగా బలగాలు:** మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో డీసీపీలు%–02,%ఏసీపీలు%–%07, సీఐలు%–32,%ఎస్ఐలు%–%97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు%–%270, కానిస్టేబుళ్లు%–%520, హోం గార్డులు%–%240, ఆర్మ్డ్ సిబ్బంది%–%190, క్యూఆర్టీ టీమ్స్%–%54,రూట్ మొబైల్ పార్టీలు%–%57, ఇతర సిబ్బంది సుమారు 200 మంది,మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ తోపాటు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.సున్నితమైన, అత్యంత సున్నితమైన (క్రిటికల్) పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బలగాలతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

# ఆర్జీవన్ లో సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన



**గోదావరిఖని , డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు ఆర్జీవన్ లో పర్యటించారు.తొలిసారిగా వచ్చిన ఆయనకు మంగళవారం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో సీఎం లలిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జియం శాలువా కప్పి మొక్కను అందచేసి స్వాగతం పలికారు.అనంతరం ఎస్ అండ్ పిసి కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,సెక్యురిటి సిబ్బంది బొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు భద్రతా సిబ్బంది పనితీరు,విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు,సౌకర్యాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆర్జీవన్ ఓ సిపి5 చెక్ పోస్టును తనిఖీ చేశారు.అక్కడ కోల్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన లారీలను చెక్ అవుట్ ఎలా చేయాలి ఏరియా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కు వివరించారు.అక్కడినుండి సెంట్రల్ స్క్రాప్ యాడ్ తనిఖీ చేశారు.చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని,విధి నిర్వహణలో క్రమశిక్షణ,అప్రమత్తత,అంకితభావంతో పనిచేయాలని సూచించారు.భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటిస్తూ సంస్థ ఆస్తులు,సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జియం చంద్ర శేఖర్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్,హన్మంతరావు,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,జూనియర్ ఇన్స్ట్రక్టర్స్ చంద శ్రీనివాస్,మహమ్మద్ అక్బర్ అలీ పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావుకు ఘన సన్మానం

**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ వాసులు మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావును ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇటీవల లక్ష్మీనగర్లో నెలకొన్న విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై ఇప్పటికే వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమ హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని స్పందించిన సర్పంచ్‌పై విశ్వాసం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పనుల్లో కలిసి నడుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకా కీలకం

**డీఎంహెచ్‌ఓ డా. వాణిశ్రీ**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** గర్భాశయ క్యాన్సర్ నివారణలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ స్త్రీలలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, దాని నివారణకు 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు.

శిక్షణ కార్యక్రమంలో వ్యాక్సిన్ నిర్వహణ విధానం, డ్యూ లిస్ట్ ప్రకారం 14 ఏళ్ల బాలికలను మొబిలైజ్ చేయడం, సరైన డోస్‌ను సరైన సైట్‌లో ఇవ్వడం, అలాగే ఇ-విన్ వెబ్‌సైట్‌లో వివరాల నమోదు అంశాలపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు.అనంతరం డిసెంబర్ 18 నుంచి 31 వరకు నిర్వహించనున్న లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్‌పై అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి, అనుమానితులను సంబంధిత వైద్య అధికారులకు సూచిస్తారని తెలిపారు. లెప్రసి వ్యాధి నిర్ధారణ అనంతరం బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఈ స్క్రీనింగ్ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి (ఇమ్యూనైజేషన్) డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి (లెప్రసి) డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. శ్రీరాములు, వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, వ్యాధి నిరోధక టీకాల సిబ్బంది, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రత్నాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయంలోకి చొరబడి అరతులం బంగారు పుస్తెలు, గుండ్లు, 12 తులాల వెండి సామాగ్రి, వడ్డాణాలు ఎత్తుకెళ్లారు. అలాగే హుండీని పగలగొట్టి అందులోని నగదును తీసుకెళ్లి, హుండీని దేవాలయం సమీపంలోని పొదల్లో పడేసినట్లు గుర్తించారు. చోరీకి గురైన బంగారం, వెండి సామాగ్రి మొత్తం విలువ సుమారు రూ.63 వేల వరకు ఉంటుందని గౌడ సంఘం పెద్దమనిషి ముక్కెర కుమార్ రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను పరిశీలించింది. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.



# బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కాలి సింగరేణి పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## ఐక్య ఉద్యమాలతోనే సంస్థకు రక్షణ-ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య




**గోదావరిఖని , డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్ లు సింగరేణికే దక్కాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మణుగూరు,పీకే ఓ సి టు బ్లాక్ ఎక్స్టెన్షన్ కోసం కేంద్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించిందని ఇందుకోసం అదాని వంటి 7గురు బడా పారిశ్రామిక వేత్తలు పోటీ పడుతున్నారని తెలిపారు.ప్రైవేటు వ్యక్తుల నుంచి వచ్చే పోటీ వల్ల బొగ్గు బ్లాక్ లు సింగరేణికి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బొగ్గు బ్లాక్ ద్వారానే సింగరేణికి మనుగడ ఉంటుందని,సింగరేణి కాపాడుకునేందుకు కార్మిక సంఘాలతో పాటు సంస్థ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఐక్య పోరాటాలు చేస్తేనే సింగరేణి కాపాడుకోవచ్చునన్నారు.సింగరేణి కాపాడుకునేందుకు సింగరేణి పరిరక్షణను కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీతారామయ్య వెల్లడించారు.అన్ని కార్మిక సంఘాలు ప్రజాప్రతినిధులను కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేపడతామని తేల్చి చెప్పారు.ప్రభుత్వం టెండర్లలో పాల్గొనాలని చెబుతున్నప్పటికీ జన్కో ద్వారా టెండర్ వేయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇది దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు.టెండర్లు ఎవరికి దక్కిన సింగరేణిలో అడుగుపెట్టనీయమని సీతారామయ్య హెచ్చరించారు.గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడాడిఎంఎఫ్టి,సిఎస్ఆర్నిధులనుపక్కదోవపట్టిస్తుందని,క్రీడలకు కూడా సింగరేణి నిధులను వినియోగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య,గౌతమ్ గోవర్ధన్ పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 63 పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు
- పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించాలి
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-16:-** పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం పెద్దపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారి తనిఖీలు

## రిజిస్ట్రేషన్ తప్పనిసరి : డీఎంహెచ్‌ఓ డా. వాణిశ్రీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ప్రైవేట్ వైద్య సంస్థలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్%-%2010 ప్రకారం నమోదు చేసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి పట్టణంలో పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆమె సందర్శించారు. రిజిస్ట్రేషన్ రిన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉమ డెంటల్ క్లినిక్, లోటస్ హాస్పిటల్లలో ఆమె స్వయంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యునాని వైద్య విధానాలకు చెందిన క్లినిక్స్, ఆసుపత్రులు, క్లినికల్ ల్యాబ్‌లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ వద్ద నమోదు చేసుకోవాలన్నారు. నమోదు లేకుండా నిర్వహించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు.ఇప్పటికీ నమోదు చేయించుకోని హెల్త్ ఫెసిలిటీలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ పొందిన వైద్య సంస్థల వివరాలను జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, వాటిపై అభ్యంతరాలు ఉంటే వెబ్‌సైట్‌లో ప్రదర్శించిన తేదీ నుంచి 30 రోజుల లోపు తగిన ఆధారాలతో తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల భద్రత కట్టుదిట్టం

**సీపీ గౌష్ ఆలం**



**వీణవంక, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి):** ?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.-**ఎన్నికల వివరాలు:** మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి. ?గ్రామ పంచాయతీలు: 111?మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034- **ముఖ్య భద్రతాంశాలు:** ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. ?సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.? బలగాల **మోహరింపు :** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.- **స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.- **పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.-**పోలీస్ సిబ్బంది కేటాయింపు:** మూడవదశ ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. -**కమ్యూనికేషన్ నిఘా:** సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.-**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.-**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.?సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ**

**-ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి**

**-మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్-16:-** పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :**ఈత చెట్టుకు వేసిన నిచ్చెన పట్టు తప్పి కిందపడటంతో కల్లుగీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లద్నపూర్ గ్రామానికి చెందిన వేగోలపు శ్రీనివాస్ అనే కల్లుగీత కార్మికుడు ఈత చెట్టెక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు తలకు, నడుముకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనను గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. కల్లుగీత వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్మరణీయులు

**- కవి జంట ఆరుద్ర-రామలక్ష్మి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):**కవి జంట ఆరుద్ర %-% రామలక్ష్మి తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్మరణీయులని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం ఆరుద్ర శతజయంతి సందర్భంగా ఆయన స్మారక తపాలాబిళ్లఆవిష్కరణకార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.వారసత్వం అంటే ఆస్తులు, పదవులు కాదని, పెద్దలు చూపిన ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించడమే నిజమైన వారసత్వమని పేర్కొన్నారు. గ్రంథాలయాలు సమాజాన్ని మేల్కొలిపే జాగృత జ్యోతులుగా మారాలంటూ, ప్రతి పల్లెకూ గ్రంథాలయం అవసరమని అభిప్రాయపడ్డారు.'సమగ్రాంధ్ర సాహిత్యం'తో తెలుగు సాహితీ చరిత్రకు దిశ చూపిన ఆరుద్ర రచనలు నేటికీ మార్గదర్శకమని, భాషతో పాటు భావానికీ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు.

# ఐక్య క్రీస్మస్ వేడుకలు

**వేములవాడ, డిసెంబర్, 16:( ప్రజా జ్యోతి):**

వేములవాడ పట్టణం లో సి. నా. రే కళామందిర్ వేముల వాడ నియోజకవర్గం లోని వివిధ గ్రామల నుండి క్రిస్టియన్స్ హాజర్ అయినారు.పాస్టర్ దైవజనులను ఉద్యేషించి మాట్లాడతూ ప్రభువు అయిన క్రీస్తు మన కొరకు శిలువ వేయబడి మనల్నిపాపాలునుండి రక్షించు కొరకు ఇ భూమిపైకి వచ్చినాడు అతను మనల్ని కాపడుట కొరకు ఎన్నో వేదనలు అనుభవయించాడు యేసు మార్గం మానవుడు నిరంతరం దైవభక్తి, సచ్చీలత, ప్రేమ, అభిమానం, సోదరా భావం కలిగి ఉండాలి అని చెప్పారు, ఏ కష్టం వచ్చిన క్రీస్తుమీద నమ్మకం తో జీవించాలి అని పాస్టర్ చెప్పారు. దేవుడు సన్నిధి లో నిరంతరం పార్తనలు చేసుకొని జీవితం ఆనందమయం చేసుకొని జీవించాలి. ఇట్టి కార్యక్రమం లో ఐక్య క్రిస్టియన్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు పాస్టర్ అహెరాన్, కార్యదర్శి పాస్టర్ ఏసుపాల్, సహకార్యదర్శి. క్రీస్తుదాస్, కోశాధికారి సత్యపాల్, మరియు కార్యవర్గం పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమే కేటీఆర్

**- బీఆర్ఎస్‌పార్టీ ఆరిపోయే దీపం లాంటిది- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళ్ళపల్లి డిసెంబర్ 16: (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన కేటీఆర్ ఇప్పుడు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తానని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని తీవ్రంగా విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ ఆరిపోయే దీపంలాంటిదని, త్వరలోనే ఆ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని అన్నారు. అభద్రత భావంతోనే కేటీఆర్ జూటా మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. మూడో విడత ఎన్నికల ఫలితాలు ఇంకా రాకముందే హుటాహుటిన అభినందన సభ ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటో కేటీఆర్ ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమాలకు కేటీఆర్ తెరలేపుతున్నాడని, తన ప్రభుత్వంలో సర్పంచ్ లకు సమయానికి బిల్లులు ఇవ్వక ఇబ్బందులు పెట్టిన నువ్వే ఇప్పుడు వారిని ఆదుకుంటానని చెప్పడం విడ్డూరమని అన్నారు. సర్పంచ్ లు చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నప్పుడు పట్టించుకోని వ్యక్తి ఇప్పుడు లీగల్ సెల్ పేరుతో డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించారు. 10 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ విజయం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ పెరిగిందని, ఏ పార్టీ అభ్యర్థి గెలిచినా పల్లెల అభివృద్ధికి సహకరిస్తామని మా మంత్రులు, ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారని




తెలిపారు. పల్లెల్లో పార్టీ ఖతమవుతుందనే భయంతోనే కేటీఆర్ కొత్త కుట్రలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు.మొదటి, రెండో విడతల ఫలితాల మాదిరిగానే మూడో విడత ఫలితాలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరెళ్ల నరసింగం, మార్కెట్ డైరెక్టర్ పొన్నాల పరశురాం, జిల్లా నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, కట్కం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, మునిగల రాజు, చుక్క శేఖర్, సుద్దాల శ్రీనివాస్, మిరాల శ్రీనివాస్, ఎగుర్ల ప్రశాంత్, భరత్, చెన్నమనేని ప్రశాంత్, కే.మనోజ్, జనార్దన్ రెడ్డి, పయ్యావుల శ్రీను, చంద్రం, బండి పరశురాం, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థులకు సన్మానం

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతి :** జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున జగిత్యాల నియోజకవర్గం లోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను మంగళవారం రోజున జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలాముఖ్యమని అన్నారు. ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా గ్రామపంచాయతీ అకౌంట్లోకి నిధులు వస్తాయని సర్పంచ్ లు,పాలకవర్గ సభ్యులు ఎవరి బెదిరింపులకు భయపడవలసిన అవసరం లేదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే



అని మళ్లీ తిరిగి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేసే వరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త ఏ.ఏ. నయీమ్ కుటుంబానికి పరామర్శించిన పాత్రికేయులు

**- కుమార్తె మృతి పట్ల ప్రగాఢ దిగ్భ్రాంతి- మనోధైర్యం కల్పించాలని దేవుని ప్రార్థన**

**- సామాజిక సేవలో ముందున్న కుటుంబానికి అండగా రిపోర్టర్లు**

**- మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘీభావం**

**కోరుట్ల,డిసెంబర్ 16 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీడీ లీవ్ కాంట్రాక్టర్, ఎన్.ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఏ.ఏ. నయీమ్ కి కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఇటీవలే హఠాత్తుగా మరణించిన ఏ.ఏ. నయీమ్ కుమార్తె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే ఏ.ఏ. నయీమ్ కుటుంబంలో చోటు చేసుకున్న ఈ విషాద ఘటన చాలా బాధాకరమని పేర్కొన్నారు.కుమార్తె ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గంలో స్థానం కలగాలని, అలాగే ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ



నయీమ్ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వార్ సిద్దికి, ప్రధాన కార్యదర్శి మిర్జా ముక్రం బైగ్, సీనియర్ పాత్రికేయులు, కోరుట్ల జామె మస్జీద్ అధ్యక్షులు ఎండీ మసీద్దీన్, వాషిక్ ఉర్ రహమాన్, ఎండీ వాజీద్, ఎండీ అజర్, ఎండీ జమీల్, అదనాన్ షకీల్, ఎండీ సులేమాన్, ఎండీ బషీర్తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సామాజికంగా సేవాభావంతో ముందుకు సాగుతున్న నయీమ్ కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో మీడియా మిత్రులంతా అండగా నిలవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# కృష్ణానగర్ వాసుల హృదయ స్పందన

**శ్రీనివాస్ చారి కుటుంబానికి ఆర్థిక సహాయం**



**ఎన్టీపీసీ, ,(ప్రజాజ్యోతి) , డిసెంబర్ 16:** నిజమైన మహానుభావులు ఎప్పుడు ఎదో వేరేలా కనిపించరు. కానీ నేడు మన కృష్ణానగర్ వాసులు హృదయాన్నే చూపించారు. శ్రీనివాస్ చారి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరు, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహాయం అందించిన మానవతావాదులు ఒక్కసారిగా ముందుకు వచ్చి ?1,25,116/- ఆర్థిక సాయం అందించారు.ఈ కృషి ఒకే సంఖ్యలో కాదు, కానీ ఇష్టపూర్వకంగా, మానవతా ప్రేమతో చేసినవి. "మానవ సేవే మాధవ సేవ" అని నమ్మి, సమస్యలో ఉన్న కుటుంబానికి అండగా నిలబడిన కృషి, కేవలం ఆర్థిక సహాయం కాకుండా, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా తెలిపినట్లు, కృష్ణానగర్ వాసుల గొప్ప మనసు, సమాజం పట్ల బాధ్యత, సహకారం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కలిగించేలా ఉంది. ఇలాంటి సంఘటనలు మేమందరం మనసులో ఉంచుకోవలసిన స్ఫూర్తి: కష్టంలో ఉన్నవారిని దూరంగా చూడకూడదని, వారి బాధను ఒకటి భాగం చేసుకోవాలని నేర్పే గొప్ప పాఠం.సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహకారం శ్రీనివాస్ చారి కుటుంబానికి భరోసా, మన సమాజానికి గర్వాన్ని ఇచ్చిందని ప్రత్యేకంగా గుర్తు చేశారు. నిజంగా, మన కృష్ణానగర్ వాసులు నేడు "హృదయ మహారాజులు" అని నిరూపించారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి**

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 16( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట



మండలంలోని గొల్లపల్లి ,ఎల్లారెడ్డిపేట ,బొప్పాపూర్ స్థానిక సర్పంచ్ ఎలక్షన్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అభ్యర్థులు గాని ఓటర్లు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినచో ఎంతటి వారైనా కోరుకున్న ఊరుకునే ప్రసక్తే లేదని ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్ కు విజ్ఞప్తి చేశాడు.

# పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన గంగపుత్ర అభ్యర్థులను సన్మానించిన

**గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం**

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా బీర్పూర్



మండలం రేకులపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఉప సర్పంచ్ గంగపుత్ర ముద్దుబిడ్డ సాకపురం సత్తవ్వ, వార్డ్ మెంబెర్ సముద్రాల పుష్ప,గుమ్ముల రమేష్ లను జగిత్యాల జిల్లా గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ వారు జగిత్యాల ఆఫీసులో అధ్యక్షులు సముద్రాల తిరుపతి ని కలవగా గెలిచిన వారికి గల్ఫ్ గంగ పుత్ర ఐక్యత సంక్షేమ సంఘము సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లెడ నరేష్ మేడి మురళి జెల్ల రాజేష్, గుమ్ముల రాజయ్య, శాఖపుర రమేష్ జెల్ల రమేష్, శాఖపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నౌనిహాల్ హై స్కూల్‌కు "బెస్ట్ అకాడెమిక్ ఎక్సలెన్స్ స్కూల్" అవార్డు







**కోరుట్ల, డిసెంబర్ 16 ప్రజాజ్యోతిః** హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైటెక్ సిటీలో ఈటి టెక్ ఎక్స్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానోత్సవం మరియు ఎడ్యుకేషన్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన ప్రముఖ విద్యాసంస్థలకు "స్కూల్ ఎక్సలెన్స్ అవార్డులు" అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రత్యేక గుర్తింపు కలిగిన ఉర్దూ మీడియం విద్యాసంస్థ నౌనిహాల్ హై స్కూల్‌కు "బెస్ట్ అకాడెమిక్ ఎక్సలెన్స్ స్కూల్ అవార్డు" లభించడం గర్వకారణంగా నిలిచింది. నౌనిహాల్ హై స్కూల్ ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మూడుసార్లు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి, తెలంగాణ రాష్ట్రంలో కోరుట్ల పట్టణానికి విశేష గుర్తింపు తెచ్చింది. విద్యా రంగంలో నిరంతర అభివృద్ధి దిశగా ముందుకుసాగుతూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ప్రతిభ వికాసం కోసం పాఠశాలలో పద్ధతిగా వివిధ వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విజయాలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినుల అంకితభావం, నిరంతర కృషి మరియు విద్యార్థుల శ్రమ ఫలితమేనని ఆయన పేర్కొన్నారు.

# సర్పంచులకు అండగా ఉంటా.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

### -కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థుల విజయం సాధించడంతో కాంగ్రెసు శ్రేణులు ఉత్సాహం ఉప్పొంగింది.జిల్లాల్లోని వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచులు,వార్డు సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తాను.నిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగినా.ప్రజల మధ్య ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటది.నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అందా నిలుస్తామని భరోసా ఇచ్చారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు.రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు.కాంగ్రెస్ పార్టీ విధానాలకు రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి ఆకర్షితులై ఎంతో మంది పార్టీ లో చేరారు.జగిత్యాల లో మాత్రం ఎవ్వరు గెలిచిన పర్వాలేదు.కానీ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు గెలువొద్దని పార్టీ లోకి మద్యలో వచ్చిన వారు అడ్డుకున్నారు. తనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది సర్పంచులు అంటూ బెదిరిస్తున్నారు.నక్క లాగా వచ్చి ఉడుము లాగా తయారు అయ్యిండు.అభివృద్ధి మీ దగ్గర కాదు.ప్రభుత్వం వద్ద ఉంది.నిధులు కేటాయించి, అభివృద్ధి చేసేది ప్రభుత్వం.మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారం తోజగన్నాథ్ లో 18 కోట్లతో వంతెన మంజూరు చేయించిన.ఎమ్మెల్యే గా ఓడినా రేవంత్ రెడ్డి సహకారం తో మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన..10 కోట్లు ఉపాధి హామీ నిధులు 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు.10 కోట్లు నియోజక వర్గ నిధులు కాంగ్రెస్ లో ఉడుముల వచ్చి తన తాబేదారులకు నిధులు కట్టబెట్టి, మా మీదనే పెత్తనం చెలాయిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిధులు వచ్చేవి.మా హక్కులు కాజేసి.నిధులు తన అనుచరులు బీ ఆర్ ఎస్ నాయకులకు కేటాయిస్తున్నారు అని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులను పక్కనపెట్టి బీజేపీ నాయకులను సింగిల్ విండో పర్సన్ ఇంచార్జి లుగా నియమించడం నిజమయిన కాంగ్రెస్ కార్యకర్తల పై వివక్షకు నిదర్శనం.పదేళు , కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని కష్టపడిన వారికి మంత్రి లక్ష్మణ్ కుమార్ అండగా నిలుస్తారని భావిస్తున్న.నేను అభివృద్ధిలో ముఖ్యమంత్రి స్థాయి తో పోటీ పడిన.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోటీ పడి.జగిత్యాల జిల్లాలో జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల, నాక్ కేంద్రం, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయించిన.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ లో 24 గంటలు తాగు నీరు అందించిన రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగడి చిట్టి రద్దు చేయించిన.నీ స్వార్థం కోసం.. నీ కడుపు నింపు కోవడం కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి గరిబోల్ల పొట్ట కొట్టడం సరికాదు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదేళ్లు జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకు ఎంపీటీసీ, జెడ్పీటి సీ టిక్కెట్లు ఇవ్వండి.పదేళ్లు జెండా మోసిన వారికే హక్కు ఉంటది పార్టీ లోకి నడుమ వచ్చినోళ్ళు అడ్డం వస్తే సహించేది లేదు.గ్రామ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకే టిక్కెట్లు ఇవ్వాలి.పార్టీ నాయకుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలి.అని లక్ష్మణ కుమార్కు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండి వెన్నంటి ఉండి లక్ష్మణ్ కుమార్ కొట్లాడారు. జగిత్యాల నియోజక వర్గ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.సొంత పార్టీలో కనపడని శత్రువుతో పోరాటం చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ లో ఏం జరుగుతుందో గమనించాలి పదేళ్లు కష్టపడిన కార్యకర్తలు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కష్టాలు పడుతున్నాం.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. జగిత్యాల నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఏంపీపీ, జెడ్పిటిసి టిక్కెట్లు గెలిపించుకుంటాం. గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు.అని హెచ్చరించారు.డీ సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తున్న.పార్టీ పదవులు ముఖ్యం కాదు. విశ్వసనీయతే నాకు ముఖ్యం నాలుగు దశాబ్దాలుగా నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను. ప్రలోబాలకు లొంగే నాయకుడిని కాదు.అంటూ ఉద్వేగంగా మాట్లాడారు.జీవన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ కి కట్టుబడి పని చేస్తాను అని అన్నారు.

# జగ్గసాగార్ సర్పంచ్ సాయ గౌడ్‌కు ఘన సన్మానం



**మెట్ పల్లి, డిసెంబర్ 16,ప్రజా జ్యోతి:** మండలం లోని జగ్గసాగార్ గ్రామంలో ఇటీవల తొలి విడతగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించిన పుల్ల సాయ గౌడ్ (జగన్ గౌడ్) కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెట్పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, మెట్పల్లి బీసీ నాయకులు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాసేవా భావంతో పనిచేస్తానని సర్పంచ్ సాయ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర నాయకులు మేకల హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు బడే లక్ష్మణ్, నాంపల్లి గట్టయ్య, గోరుమంతుల సురేందర్, కురుమ దేవయ్య, ముజీప్, సతీష్, గంగాధర్ తదితరులు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేటితో ముగియనున్న పల్లె పోరు

### చివరి దశ పోలింగ్ కి సర్వం సిద్ధం

### జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ






**బుగ్గారం డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మూడవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రిసెప్షన్ కౌంటర్లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని అన్నారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు గాను 6 రూట్లలో 10 ఆర్వో లను,2 రిజర్వ్ ఆర్వో లను 236 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు స్థానిక ఎంపీడీవో సుమంత్ తెలిపారు. 96 వార్డులలో 13 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్టు మిగతా 83 వార్డు సభ్యులలో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసులచే బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భుమేశ్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ విజేతలకు ఘన సన్మానం



**మెట్ పల్లి, డిసెంబర్ 16,ప్రజా జ్యోతి:** కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, అభ్యర్థులకు మెట్‌పల్లి పట్టణ బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, రుద్ర శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్ గౌడ్ , భోగ దత్తు హనుమాన్లు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గ్రామ పాలన మరింత పారదర్శకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా సాగుతుందని నేతలు ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు.

# సెయింట్ థామస్ అల్టి ట్యూడ్ హైస్కూల్లో ఘనంగా విజయ్ దివాస్ సంబరాలు

**పాఠశాల కరస్పోండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**

**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్ ప్రాంగణంలో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. వేడుకల ప్రారంభంలో విద్యార్థులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశభక్తి గీతాలు, నృత్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని దేశభక్తి భావాలను రగిలించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విజయ్ దివాస్ ప్రాధాన్యతను వివరించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరుల సాహసం, త్యాగాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె




తిరుపతి, ఉపాధ్యాయులు ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లావణ్య, మమతా, కవిత, శ్వేత, కావ్య, అనుష, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల సమన్వయంతో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

# స్వాతంత్ర్య సమరయోధురాలు గోలి కౌసల్య నేటితరానికి ఆదర్శం

**-నేదునూరి రాజమౌళి**



**హసన్‌పర్తి,డిసెంబర్-16(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య పోరాటంలో సంపూర్ణ సహకారం అందించిన వీరవనిత గోలి కౌసల్య నేటి తరానికి ఆదర్శమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన గోలి కౌసల్య సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌసల్య చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోలి కౌసల్య ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో కుటుంబ ప్రతిష్ఠను, గౌరవాన్ని పెంపొందించిన సామాజిక దృక్పథం కలిగిన విప్లవ నారిగా నిలిచారని చెప్పారు. బంధువర్గంలో, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె త్యాగస్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. కష్టకాలాల్లో కమ్యూనిస్టు ఉద్యమానికి అండగా నిలిచిన త్యాగధనుల కుటుంబమిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, గోలి శ్యాంసుందర్‌రెడ్డి, గోలి రామకృష్ణారెడ్డి, గోలి రవీందర్‌రెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, కుమార్తెలు సరళ, అనితతో పాటు మోతెలింగారెడ్డి, గోలి రాజిరెడ్డి, గోలి రమణారెడ్డి, పాడి మల్లారెడ్డి, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విషాదంలో ఉన్న కుటుంబానికి వార్డ్ మెంబర్స్ అండ



**తరిగొప్పుల డిసెంబర్ 16 ప్రజాజ్యోతి :** బోత్తలపర్రే గ్రామానికి చెందిన భూక్య శ్రీకాంత్ (38) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఈ కష్టసమయంలో గ్రామంలోని నూతనంగా ఏర్పడిన వార్డ్ మెంబర్స్ ముందుకు వచ్చి "మేమున్నాం" అంటూ మానవతా దృక్పథంతో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించి 7000 వెయ్యిల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాంత్ కుటుంబానికి ఇది కష్టకాలం. మా వంతుగా చేసిన ఈ చిన్న సాయం వారికి కొంతైనా ధైర్యం కలగాలని ఆశిస్తున్నాం. భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ మూడవత్ పావని%-%రాజ్ కుమార్, మూడవత్ తిరుపతి, మూడవత్ అనితరాజేష్, జరుపల రాజు, భూక్య కమల%-%తారాచంద్, భూక్య రాజు, భూక్య షీలా బంగులాల్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ

**మావోయిస్టు అగ్రనేత దామోదర్ అరెస్టు?**

**అదిలాబాదు నుండి సేఫ్ జోన్ కి వెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు సమాచారం పట్టుబడ్డ దామోదర్ తో పాటు 15మంది**

**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన మావోయిస్టు అగ్రనేత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ పోలీసులకు చిక్కారు. ఆదిలాబాద్‌లో సేఫ్ జోన్ కు తరలి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్ట్ చేరినట్లు తెలుస్తోంది. చొక్కారావుతోపాటు 15 మంది మావోయిస్టులు సిర్పూర్ (యూ)లో అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు, ఏడుగురు పురుషులుమావోయిస్టులను హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలించి నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



# వర్ధన్నపేట్ డిగ్రీ కళాశాలలో ఎంఓఎఫ్ ల అంతర్జాతీయ సదస్సు

**వర్ధన్నపేట డిసెంబర్ 16, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 19, 20 డిసెంబర్‌లో ఆన్లైన్‌లో మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్ %-% 2025 అంశంపై అంతర్జాతీయ సదస్సు జరుగనుంది. 2025 రసాయన శాస్త్ర నోబెల్ విజేతల గౌరవార్థం నిర్వహించే ఈ కార్యక్రమ పోస్టర్‌ను కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ వి. రామచంద్రం ఆవిష్కరించారు. జాతీయ-అంతర్జాతీయ నిపుణులు ఉపన్యాసాలు ఇస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల వరకు జరుగుతుందని ప్రిన్సిపాల్ డా. జి. పోశయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ డా. శ్రీనివాస్ నేరెళ్ళ, నిర్వాహకులు డా. ఎ. మధుసూదన్ రెడ్డి, డా. ఎం. రెడ్డప్ప. ఆసక్తి ఉన్నవారు కళాశాల లేదా కన్వీనర్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకొని పత్రాలు సమర్పించవచ్చని డాక్టర్ పోశయ్య తెలిపారు.

